అనేవాడు ఒకడు ఉన్నాడు అని నీకు పూర్తి విశ్వాసం కలిగితే, నువ్వు ఏ నేనును అయితే పోగొట్టుకోవాలి అనుకొంటున్నావో అప్పుడు అది నీకు తెలియకుండానే పోతుంది. ప్రతీవాడు నేను, నేను అంటాడు. ఆ నేను, నేను కాదని తెలుసుకోవటమే జ్ఞానం అని రామకృష్ణుడు చెప్పాడు. అయితే ఆ నేనే నువ్వు అని, ఆ నేనే నిజం అని నీవు అనుకొంటున్నావు కదా, ఇంక దానిని ఎలా పోగొట్టుకొంటావు. అందుకే శ్రవణం అవసరం. అసలు సబ్జక్టు వినాలి కదా, లేకపోతే దేనిని మననం చేస్తాము. సబ్జక్టును శ్రవణం చేసి, దానిని మననం చేసే కొలది మనస్సు అంతర్ముఖం అవుతుంది. అంతర్ముఖమయ్యే కొలది మనస్సు పల్చబడుతుంది.


ట్రూత్ తప్పించి ప్రతీదీ మైండ్ యొక్క క్రియేషన్. అయితే ట్రూత్‌ను రీలైజ్ చేసే వరకు మనస్సే నిజం కింద నీకు కనిపిస్తూ ఉంటుంది, నువ్వు ఏదైతే కాదో అది అనుకోవటం మానవు. మనం ఎంత చదువుకొన్నా, ఎన్ని తపస్సులు చేసినా ఏ వస్తువునైతే మనం పొందాలి అనుకొంటున్నామో దాని దయలేకుండా అది మనకు రివీల్ అవ్వదు. మన శరీరం కంటే, మనస్సుకంటే అతి సమీపంగా అది మన హృదయంలోనే ఉన్నప్పటికీ దాని దయ లేకుండా అది మనకు తెలియబడదు, అది గుర్తుపెట్టుకోండి. మనం మంచివారము అని మనం అనుకోవటం కాదు, అది అనుకోవాలి. నేను డిజర్వు అయ్యాను అని నువ్వు అనుకోవటంకాదు, మనం డిజర్వు అయ్యాము అని అది అనుకొంటే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా అది మనకు తెలియబడుతుంది. మనం బ్రాహ్మీస్థితి పొందలేకపోవటానికి మన మనస్సే కారణం. ఎవరి మీద నెపాలు వేయవద్దు. మనం ఈ భూమి మీదకు వచ్చిన పని ఏమిటి అంటే మనస్సును పవిత్రం చేసుకోవాలి. మన మాట ద్వారా, చేత ద్వారా మనస్సును పవిత్రం చెయ్యాలి. కాని ఉదయం మొదలు సాయంత్రం వరకు మనం చేసే పని ఏమిటి అంటే మనస్సును డెకరేట్ చేస్తున్నాము. ఇలా మనస్సును డెకరేట్ చేస్తూ ఉంటే దానికి ముగింపు ఎలా వస్తుంది. మీరు ఏదైనా మంచి పనులు చెయ్యాలంటే చెయ్యండి కాని గుర్తింపులు కోరుకోవద్దు. గుర్తింపుల వలన ఈగోసెన్స్ పెరుగుతుంది, దానిని వదిలించుకోవటం కష్టం. నీటిలో ఉన్న మొసలి నోటిలోనుండి బయట పడగలం గానీ ఈగోసెన్స్‌లోనుండి బయటకు రావటం కష్టం. అయితే దానికి గురువు అనుగ్రహం, ఈశ్వరుని దయ ఉండాలి. మనం ఏదో కొద్దిపాటి ప్రయత్నం చేస్తాము కాని గ్రేస్ అక్కడ నుండి రావాలి. ఎంతోకొంత మన ప్రయత్నం అవసరం, దానిని వంపుగా పెట్టుకొని ఈశ్వరుడు ఆయన దయను మనకు ఇస్తాడు. మన ప్రయత్నం వలన మనకు రీలైజేషన్ రాదు, ఆయన గ్రేస్ వలన మాత్రమే మనం ఆయనను పొందగలము.



ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 21 | సంచిక : 8 | ఏప్రియల్ 2016

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 16

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రూ|| 150/-
విడి ప్రతి : రూ|| 12/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప||గో|| జిల్లా, ఆం||ప్ర||

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

17-12-2015
జిన్నూరు
24-12-2015
అరుణాచలం

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 17-12-2015, జిన్నూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈ రోజు సుబ్రహ్మణ్యషష్టి. సుబ్రహ్మణ్యుడు జ్ఞానగురువు. సుబ్రహ్మణ్యుడుగా రాకముందు వేదకాలంలో ఆయన సనత్‌కుమారుడుగా ఉండేవాడు. ఆయన బ్రహ్మమానసపుత్రుడు. కుమారుడు అంటే చెడ్డను పోగొట్టేవాడు అని అర్థం, అంటే నీలో జ్ఞానసముపార్జనకు అడ్డువచ్చే అలవాట్లను తొలగించేవాడు. ఆయన ఆత్మజ్ఞానానికి ప్రతిరూపం. అసలు విద్య అంటే ఏది అంటే పొట్టను పోషించుకోవటానికి మనకు చాలా చదువులు ఉన్నాయి, ఆ విద్యలు అన్నీ వేరు. నువ్వు ఏదిగా ఉన్నావో దానిని రీలైజ్ చేయటమే రియల్‌ఎడ్యుకేషన్. నువ్వు అన్నీ తెలుసుకొన్నమాట నిజమే. నువ్వు అన్నీ తెలుసుకొన్నా నిన్ను నువ్వు తెలుసుకోలేదు. నేను అన్ని విద్యలు నేర్చుకొన్నాను, నా దగ్గర చాలా ధనం ఉంది అని చెపుతున్న నేను ఎవరో నీకు తెలియటంలేదు. అది తెలియకపోవటం వలన నీకు దుఃఖం వస్తోంది. సనత్‌కుమారుడు కాని, బుద్ధుడుకాని, ఏసుగాని వీరందరిదీ ఒకటే గమ్యం, మానవుడిని దుఃఖంలేనిస్థితికి తీసుకొనిపోవటానికే అందరూ ప్రయత్నం చేసారు. బుద్ధుడు మహారాజు కుమారుడు అయినప్పటికీ అంటే అన్ని భోగాల మధ్యన ఉండి కూడా ఇల్లు విడిచిపెట్టి ఎండలో ఎండి, వర్షంలో తడిసి, మానవజాతిని దుఃఖంలేనిస్థితికి తీసుకొనిపోవటానికి ఎంతో కష్టపడి పనిచేసాడు. బుద్ధుడిలో విశేషం ఏమిటి అంటే నేను రాజ్యాన్ని విడిచి పెట్టాను అనే తలంపు ఆయనకు ఎప్పుడూ రాలేదు.

నువ్వు నీ భర్తను ప్రేమిస్తున్నావు. నీ భర్తను ఎవరికోసం ప్రేమిస్తున్నావు. నీ భర్త కోసమే నువ్వు ఆయనను ప్రేమిస్తున్నాను అని అనుకొంటున్నావు. అది పొరపాటు. నీ కంఫర్ట్‌కు, నీ స్వార్థానికి ఎంతో కొంత నీ భర్త ఉపయోగపడుతున్నాడు. అందుచేత నీ భర్తను నువ్వు ప్రేమిస్తున్నావు కాని నీ భర్తకోసం నువ్వు ఆయనను ప్రేమించటంలేదు. మీ ఇంట్లో నలుగురు కుటుంబసభ్యులు ఉంటారు. మీరు ఒకరిని ఒకరు ప్రేమించుకొంటారు, మీ సంపదలను షేర్ చేసుకొంటారు. అంతేగాని మీ సంపదలను ఇతరులు ఎవరితోటి అయినా ఎప్పుడైనా షేర్ చేసుకొన్నారా? ప్రపంచం అంటే నీ కుటుంబసభ్యులు నలుగురే అనుకొంటున్నావా? ఇలా అనుకుంటూ జీవిస్తూ ఉంటే నువ్వు భ్రాంతిలోనుండి ఎలా బయటకు వస్తావు. ఈ ప్రపంచం అంతా ఒక భ్రాంతి. ఇందులోనుండి మీరు బయటకు రాలేరు అని ఐన్‌స్టీన్ చెప్పాడు. ఎంతసేపు మీ గురించి మీరు ఆలోచించుకొంటున్నారు. అదే విధంగా ఇతరుల గురించి ఎప్పుడైనా మీరు ఆలోచించారా? మీరు ఏదో అరగంట సేపు ధ్యానం చేసి తరువాత గుడుల చుట్టూ తిరిగితే ఇలా మీరు భ్రాంతిలోనుండి బయటకు రాగలరా? మీ జీవితవిధానాన్ని గాలికి వదిలేసి అక్కడ ఏదో అభిషేకం చేసివచ్చాము అంటే అలా దేవుడిని మోసం చేయలేము. మీ జీవితవిధానం ఎలా ఉంది. అసలు పనిచేసేటప్పుడు మీ బుద్ధి ఎలా ఉంది, ఏ ఉద్దేశ్యంతో ఆపని చేస్తున్నారు, మీకు ఎటువంటి తలంపులు వస్తున్నాయి, మీరు మాట్లాడే విధానం ఎలా ఉంది, ఇవన్నీ మీ జీవితవిధానంలో ఇమిడిపోయి ఉంటాయి, మీరు జీవించే జీవిత విధానంలోనే మనస్సు అంతర్ముఖం అవ్వాలి గాని ఏదే కొద్దిసేపు జపం చేయటం వలన ధ్యానం చేయటం వలన అది సాధ్యంకాదు. ఏదో ఒక అరగంట జపం చేస్తావు, అరగంట ధ్యానం చేస్తావు. రోజులో మిగతా టైము అంతా ఏమి చేస్తున్నావు. పది రూపాయలు సంపాదించి, వంద రూపాయలు అప్పు చేసేవాడు ధనవంతుడు అవుతాడా. అందుచేత ఏదో అరగంట ధ్యానం చేసి మనస్సు అంతర్ముఖమయిపోయింది అనుకొంటే అలా సాధ్యమవుతుందా. అసలు భ్రాంతిలోనుండి బయటకు వచ్చేపనులు ఏమి చేస్తున్నారు. చదువు వల్ల గాని, ధనం వల్లగాని ఇంతవరకు ఎవడైనా భ్రాంతిలోనుండి బయటకు వచ్చాడా. పూజలు, జపాలు, పుణ్యకర్మలు చేసినంత మాత్రంచేత నువ్వు స్వార్థరహితుడవు అని చెప్పలేము. అసలు నీ జీవితవిధానంలో స్వార్థం ఎంతవరకు తగ్గుతోంది అని చూసుకోవాలి. నీ జీవితవిధానం వలన నువ్వు ట్రూత్‌ను రీలైజ్ చేయగలవు గాని, ఏదో పది నిమిషాలు ధ్యానం చేయటం





అంత శక్తి ఎలా వచ్చింది అంటే దానికి వైరాగ్యం కారణం. వైరాగ్యాన్ని మనం ఎందుకు ప్రాక్టీసు చేయటంలేదు అంటే దాని విలువ మనకు తెలియటంలేదు. వైరాగ్యం ఉన్నవాడు మనస్సును చలించమని అడిగినా అది చలించదు. వైరాగ్యం ఉన్నవాడికి మాత్రమే మనస్సు అంతర్ముఖం అవుతుంది. మనస్సుకు వేరుగా భ్రాంతిలేదు, మనస్సుకు వేరుగా అజ్ఞానంలేదు, మనస్సుకు వేరుగా బంధంలేదు. మనస్సు ఎప్పుడైతే కాలిబూడిద అయ్యిందో ఇవి అన్నీ కూడా కాలిపోతాయి. మీకు బయట నుండి ప్లెజర్స్ వస్తున్నాయి, వాటిని మీరు ఎంజాయ్ చేస్తున్నారు. ఎవరైనా మిమ్మల్ని పొగిడితే మీరు సంతోషిస్తారు. ఇది చాలా ప్రమాదం. మీ గురించి మీకు సరియైన అంచనా ఉండాలి. ఎవరైనా మిమ్మల్ని పొగుడుతారు అనుకోండి, మీలో లేని విశేషం ఉన్నట్లు చెపుతారు అనుకోండి, అప్పుడు మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. నువ్వు బయట నుండి ప్లెజర్స్ తీసుకొంటున్నావు అనుకో అవి అన్నీ ఏనాటికైనా దుఃఖంగా మారిపోవును అని ఏసు చెప్పాడు. నువ్వు ప్లెజర్స్‌లో పడి, నువ్వుకానివిషయాలలో పడి ఎంతదూరం వెళ్ళిపోయావో మరల అంతదూరం వెనక్కి వస్తేనేగాని నువ్వు ట్రూత్‌ను రీలైజ్ చేయలేవు. మీరు బయట గొడవలలో ఎక్కువగా కలుగజేసుకోవద్దు, మీరు అక్కరలేని గొడవలలోనికి వెళ్ళవద్దు. ఎదుటివాళ్ళు మనలను మంచివాళ్ళు అని చెప్పకోవాలి అని చాలామంది అనుకొంటారు కదా! అది ఒక మేడ్‌నెస్. నువ్వు మంచి వాడవు కాదు అనుకో వాళ్ళు నిన్ను మంచివాడు అని చెప్పకొంటే నీకు కలిసివచ్చేది ఏమిటి? పైగా దానివలన నువ్వు నష్టపోతావు.

సాధ్యమైనంతవరకు ఇతరుల గొడవలలో కలుగజేసుకోవద్దు. దానివలన మనస్సు పొల్యూట్ అవుతుంది. మీరు సాధన చేసుకొనే మార్గంలో బయట గొడవలే కాదు, ఈ ఫిలాసఫీ గొడవలలోనికి కూడా ఎక్కువగా వెళ్ళవద్దు. మీరు ట్రూత్‌నే ఎయిమ్ చేయండి. లోకం గొడవలలోనికి వెళితే మీరు మార్గం తప్పిపోతారు. బాహ్యవిషయాలను, మీరుకాని విషయాలను ఎక్కువగా స్మరించవద్దు. విషయచింతన విషంతో సమానము. విషయాలను చింతిస్తూ ఉంటే మీ మనస్సు పాయిజన్ అయిపోతుంది. విషయాలను చింతించే కొలది నీకున్న కోరికలు పెరిగిపోతాయి, కోరికలు పెరిగేకొలది అందులో నువ్వు బంధింపబడతావు. విషయచింతన చేసేకొలది మనం ప్రపంచానికి దగ్గరవుతాము, మన స్వరూపానికి దూరమవుతాము. ఈశ్వరుడి మీద మనకు ఎంతోకొంత విశ్వాసం ఉన్నా అది షేక్ అవుతూ ఉంటుంది. అలాకాదు మనకు ఈశ్వరుడి మీద 100% విశ్వాసం ఉండాలి. అందులోనుండి శరణాగతి వస్తుంది. ఈశ్వరుడు

ఉంది అని చెపుతున్నారు. అది నిజమైన సైలెన్స్. బ్రహ్మంకు మరొక పేరే సైలెన్స్. అది ట్రూ సైలెన్స్. ఎక్కడైతే మనస్సు నశించిందో అక్కడనుండి ట్రూ సైలెన్స్ ఎరైజ్ అవుతుంది. అదే ప్యూర్ సైలెన్స్. దానికి మనో దేహములతోగాని, ప్రపంచంతోగాని అనుబంధం ఉండదు. దానిని మీరు ఎక్స్‌పీరియన్స్ చెయ్యాలి.

శాంతికి మనం ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి. శాంతిని పాడుచేసుకొనే పనులు మనం చేయకూడదు. ఎందుచేతనంటే ప్రతీ మనిషికి శాంతి అవసరం. మన మనస్సు ఎప్పడూ ఏదో గొడవలు తీసుకొనివస్తూ ఉంటుంది. డిస్ట్రబెన్స్ అంతా మైండ్‌లోనే ఉంది. అందుచేత మనం మనస్సుకు లోపల ఉండటంకంటే, మనస్సుకు దూరంగా ఉండటం మంచిది. మనస్సుతో ఉంటూ మనం సైలెన్స్‌గా ఉండలేము ఎందుచేతనంటే అది సైలెంట్‌గా ఉండనివ్వదు. మనకు రీలైజేషన్ రాకుండా మన మనస్సే మనకు అడ్డు వస్తోంది. బుద్ధుడు వాసనాక్షయానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చాడు. మనం అలవాట్లను రిపీట్ చెయ్యకూడదు. అలవాట్లను రిపీట్ చేసేకొలది వాసన బలపడుతూ ఉంటుంది. వాటి రిపిటేషన్ తగ్గిస్తే వాసన కూడా తగ్గిపోతుంది. సాధ్యమైనంతవరకు మన మాటలోగాని, చేతలోగాని మైండ్‌ను ఫీడ్ చేయకూడదు. మనం గుర్తింపులు కోరుకోవటం వలన కూడా మనస్సు చిక్కబడిపోతుంది. మీ శరీరాన్ని, మనస్సును, తెలివిని ట్రూత్‌ని రీలైజ్ చేయటానికి ఉపయోగించుకోండి. మీరు ట్రూత్‌ను రీలైజ్ చేయకుండా ప్రాపంచికంగా ఏది సాధించినా అది అంతా స్టుపిడ్ స్టఫ్ అని చెప్పారు. నువ్వు సైలెంట్‌గా పని చెయ్యి. నువ్వు చేసే పని ద్వారా నీ మనస్సు పవిత్రం అవ్వాలి. నీకు ఉన్న ధనం, చదువు, కీర్తి ఇవన్నీ ఖర్చు పెట్టి నువ్వు భ్రాంతిలో నుండి బయట పడగలవా అన్నాడు ఐన్‌స్టీన్. నీకు రీలైజేషన్ కావాలి అంటే నువ్వు ఇంపెర్సనల్‌గా జీవించాలి. ఇంపెర్సనల్ లైఫ్ వలన కొంతవరకూ ట్రూత్‌ను రీలైజ్ చేసే అవకాశాలు ఉంటాయి. స్వర్గరాజ్యం నీకు ఎక్కడో దూరాన లేదు, నీ హృదయంలోనే ఉంది. నీ రాంగ్ తింకింగ్ వలన, రాంగ్ హేబిట్స్ వలన నీ హృదయంలో ఉన్న స్వర్గరాజ్యాన్ని నువ్వే పోగొట్టుకుంటున్నావు, నీ అంతట నువ్వే దానికి దూరమైపోతున్నావు అని మిల్టన్ చెప్పాడు.

అంతటా నీరు దొరికేవాడికి చెరువులు చుట్టూ, నదులచుట్టూ తిరగటం దేనికి? నీ స్వరూపమే ఆనందం అయినప్పడు, అది నీకు ఎరుకలోనికి వచ్చినప్పడు ఇంక బయట ప్లెజర్స్ అవసరం నీకు ఏముంది? ప్రపంచంలో వైరాగ్యానికి ఉన్న శక్తి మరి దేనికీ లేదు. వైరాగ్యం కూడా స్వరూపజ్ఞానంతో సమానము. గాంధీకి ధనంలేదు, అధికారం లేదు మరి ఆయనకు





వలన నువ్వు ట్రూత్‌ను రీలైజ్ చేయలేవు. మొన్న నేను పాలకొల్లు వెళ్ళినప్పడు అక్కడ ఒక అపార్ట్‌మెంట్‌కు శ్రీనాన్ననిలయం అని నా పేరు పెట్టారు. ఆ పేరు పెట్టిన ఆయనతో ఏమని చెప్పాను అంటే ఈ పేరు చదివి నేను ఎంతోకొంత ప్లెజర్ తీసుకొంటే నాలో స్వార్థం ఉన్నట్లే, ఇంక మాకు జ్ఞానంరాదు అని చెప్పాను. చాలామంది గౌరవం వస్తే మంచిపని చేస్తారు. గౌరవం రాదు అంటే అది మంచిపని అయినా కూడా చెయ్యరు. మానవుడికి ముసలితనం వచ్చినా, గ్రామం పొమ్మంటున్నా, స్మశానం రమ్మంటున్నా వాడు కీర్తికాంక్షలోనుండి బయటకు రావటం చాలా కష్టం. నువ్వు స్వార్థంలో నుండి విడుదల పొందకుండా నీకు ఎంత చదువు ఉన్నా, ధనం ఉన్నా నీకు జ్ఞానం రాదు.

పంచభూతాలు, సూర్యుడు, చంద్రుడు, మొత్తం ఈ సృష్టి అంతా కూడా ఒక ఎనర్జీ చేతిలో ఉన్నాయి. అయితే దానిని తెలుసుకోవటం అంటూ ఏమీలేదు, ఎవడూ దానిని తెలుసుకోలేడు. అది ఎలా ఉందో నువ్వు అలా ఉండగలిగితే మాత్రమే అది నీకు ఎరుకలోనికి వస్తుంది కాని ఇంకోరకంగా అది ఎరుకలోనికిరాదు. దాని గురించి నీ మనస్సుతో ఊహించవద్దు. అది నీ మనస్సుకు ఒక ఆబ్జక్టు కాదు. మనం అనుకొన్నట్లు మన అలవాట్లు ఉంటే యిబ్బంది లేదు. కానీ అలా ఉండటం లేదు. మన అలవాట్లు ఇలా ఉంటే బాగుండును, మన అలోచన ఇలా ఉంటే బాగుండును అని మనం అనుకొంటాము. ఆ రకంగా మన అలవాట్లను తయారుచేసుకోలేకపోతే ఇంక ట్రూత్ ఏం రీలైజ్ చేస్తాము. నువ్వు పెద్ద కష్టపడనక్కరలేదు, నువ్వు ఎప్పడయినా ఇతరుల మేలు గురించి ఆలోచిస్తున్నావా, ఎప్పడయినా ఏదయినా ఇతరులతో షేర్ చేసుకొంటున్నావా? ఇక్కడ ఆల్‌బర్ట్ చెప్పేది ఏమిటి అంటే నిన్ను అజాగ్రత్తగా ఉండమనటం లేదు, దుబారా మనుషులకింద ఉండమనటం లేదు. జాగ్రత్తగానే ఉండమని చెపుతున్నాడు కానీ లోభిత్వంగా ఉండవద్దు అంటున్నాడు. నువ్వు ఇతరుల తోటి ఏదీ షేర్ చేసుకోకుండా అంత లోభిత్వంగా కనుక ఉంటే ట్రూత్‌ను రీలైజ్ చేసే అవకాశం నీకు లేదు అంటున్నాడు.

పుట్టినరోజు అని, చనిపోయేరోజు అని మనం ఇలా అనుకొంటాము. భాగవతంలో ఏమని చెప్పాడు అంటే ఈ శరీరం ఎప్పడయితే భూమి మీదకు వచ్చిందో, ఈ శరీరం ఎప్పడయితే మొదటిశ్వాస తీసుకొందో అప్పడే ఆ శరీరం చివరిశ్వాస ఎప్పడు తీసుకోవాలో

కూడా ఈశ్వరుడు నిర్ణయిస్తాడు. అంటే ఆ శరీరం ఎప్పుడు చనిపోవాలో కూడా పుట్టినరోజునే నిర్ణయిస్తాడు, అయితే చనిపోయేరోజు మనకు తెలియదు. బర్త్‌డే రోజునే డెత్‌డే కూడా నిర్ణయం అయిపోతుంది, కాని అది మనకు తెలియదు. ఏది ఎప్పుడు జరగాలో అప్పుడే జరుగుతూ ఉంటుంది. మరణం కూడా అంతే. మనం తొందరగా చనిపోవాలి అని అనుకొన్నా అది రాదు. లేకపోతే ఎక్కువ కాలం జీవించాలి అనుకొన్నా అదీ కుదరదు. ఆ శరీరం ఎప్పుడు మరణించాలో అది నిర్ణయింపబడి ఉంటుంది, ఆ టైముకు అది చనిపోతుంది అనేకమంది పేదవారు ధనవంతులు అవ్వటం మనం చూస్తున్నాము, ధనవంతులు పేదవారు అవ్వటం కూడా మనం చూస్తున్నాము. మన జీవితాలలో కూడా అంతే. కాలగర్భంలో ఏముందో మనకు తెలియదు. ఏది ఎప్పుడు జరగాలో అది అప్పుడు జరుగుతుంది. అదంతా ఈశ్వర నిర్ణయం ప్రకారం జరుగుతుంది. మనం ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ఈశ్వరుడు అనేవాడు ఒకడు ఉన్నాడు, ఈ సృష్టికి కంట్రోలర్ ఆయనే, ఆయన నిర్ణయం ప్రకారం అంతా జరుగుతోంది అని మనం గుర్తు పెట్టుకోవాలి.

జగత్తు, జీవుడు, ఈశ్వరుడు మనోకల్పితములు అని భగవాన్ చెప్పారు. ఆయన చెప్పిన మాటల్లో హేతువాదానికి విరుద్ధంగా ఒక్కమాట ఉండదు. దేవుడు ఉన్నాడా లేడా అని జనరల్‌గా ఆయనను అడిగితే దేవుడు ఉన్నాడు అని చెప్పరు, లేడు అని చెప్పరు. నువ్వు ఉన్నావా, లేదా అంటారు. నేను ఉన్నాను అని చెపితే నువ్వు ఉంటే వాడు ఉన్నాడు, నువ్వు లేకపోతే వాడు లేడు అంటారు. ఇక్కడ మీరు అర్థం చేసుకోవలసింది ఏమిటి అంటే జీవుడు ఉంటే దేవుడు ఉన్నాడు, జీవుడు లేకపోతే దేవుడు లేడు. ఇప్పుడు నీకు ప్రపంచం కనిపిస్తోంది కదా. అందుచేత దీని క్రియేటర్ ఎవరు అనే సమస్య వస్తోంది. రమణమహర్షి గారిని కొంతమంది ముసుగువేసుకొన్న నాస్తికుడు అంటారు. ఆయన భక్తుడి కింద ముసుగు వేసుకొన్నాడు కానీ నాస్తికుడే అంటారు. ఇప్పుడు మనం నేను, నేను అని అంటున్నాము కదా. ఈ నేను ఎంత నిజమో ఆ దేవుడు కూడా అంతే నిజం. ఇవన్నీ బ్రహ్మంయందు కల్పించబడ్డాయి. ఈ జీవుడికి, దేవుడికి, సృష్టికి అంతా ఆధారంగా ఒక వస్తువు ఉంది. ఎప్పుడైతే ఆ వస్తువు నీకు ఎరుకలోనికి వచ్చిందో అప్పుడు ఇవి అన్నీ ఏమైపోతాయి అనేది ప్రశ్న. మనం దేవుడు అని, జీవుడు అని, ప్రపంచం అని చెపుతున్నాము కదా. నీకు బ్రహ్మానుభవం కలిగితే ఇవి అన్నీ





## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 24-12-2015 , అరుణాచలం)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఇక్కడ అరుణాచలంలో ఉన్నంతకాలం మీకు ఎక్కడ అవకాశం కుదిరితే అక్కడ కూర్చుని గిరివంక మీరు చూడగలిగినంతసేపు ఆ కొండను చూస్తూ ఉండండి. మీ కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. ప్రస్తుతం ఏ పరిస్థితులలో ఉన్నారో ఆ పరిస్థితులతో రాజీపడి మీరు ఆధ్యాత్మికంగా అభివృద్ధిలోనికి రావటానికి కృషి చేసుకోండి. ఇతరులతో ఎవరితోటి మీరు పోల్చుకోవద్దు. ఇప్పుడు భగవంతుడు ఏ పరిస్థితులలో ఉంచాడో వాటితో మీరు రాజీ పడకపోతే, అది ఇష్టపడకపోతే మరల రాబోయే జన్మలలో కూడా ఆ పరిస్థితులలోనే ఇరికిస్తాడు. అందుచేత మీరు ఇప్పుడు ఉన్న పరిస్థితులతో రాజీపడి భౌతికంగా సర్దుకొంటూ, మీరు సాధన చేసుకొంటే రాబోయే జన్మలలో ఈ పరిస్థితులు ఎదుర్కోకుండా మీకు హయ్యర్ బర్త్ వస్తుంది అంటే రియలైజేషన్‌కి అనుకూలమైన బర్త్ వస్తుంది. భగవంతుడు మనల్ని ఇటువంటి పరిస్థితులలో పెట్టాడు ఏమిటి అని ప్రస్తుత పరిస్థితుల్లో చిరాగ్గా ఉండవద్దు. భగవంతుడు మన మానసిక స్థితిని చూస్తూ ఉంటాడు. ప్రస్తుత పరిస్థితులలో మన బిహేవియర్ పేటర్న్ ఎలాఉంది అని చూసి, ఆ పరిస్థితులతోటి మనం ఎడ్జస్ట్ అవ్వలేకపోతే, అవే పరిస్థితులను మనకు రాబోయే జన్మలలో పెడతాడు. కాని ఆయన ఏ పరిస్థితిలో పెట్టినప్పటికీ రాజీపడి మనం హేపీగా జీవించగలిగితే మనకు హయ్యర్ బర్త్‌ను ఇస్తాడు.

మీరు పొందవలసింది ఏదో ఈ శరీరం ఉండగానే పొందండి. ఇప్పుడు మీకు భగవంతుడు శరీరం ఇచ్చాడు, తెలివితేటలు ఇచ్చాడు, అనుకూలమైన పరిస్థితులు ఇచ్చాడు. వీటిని ఉపయోగించుకొని మీరు పొందవలసింది ఏదో ఇప్పుడే, ఇక్కడే మీరు పొందటానికి ప్రయత్నం చేయండి. మీరు ఇప్పుడే ఈ శరీరంలో ఉండగానే బ్రాహ్మీస్థితిని పొందగలిగితే, ఫ్రీడమ్‌ను పొందగలిగితే, ఈ శరీరంలో ఉండగా మీరు ఏ స్థితిని అయితే పొందారో శరీరం మరణించిన తరువాత కూడా అదే స్థితి కంటిన్యూ అవుతుంది కాని అప్పుడు మీరు కొత్తగా పొందేది ఏమీ ఉండదు. అందుచేత ఈ శరీరం ఉండగానే దీనిని సద్వినియోగం చేసుకొని మీరు పొందవలసింది ఏదో పొందండి. అన్ని అవకాశాలు ఉన్నప్పుడే మీరు ఏమీ చేయలేకపోతే అవకాశాలు లేనప్పుడు ఇంక ఏమి చేయగలరు, అప్పుడు చేసేది ఏమీలేదు. అందుచేత ఈ శరీరాన్ని మనం మేగ్జిమమ్ ఉపయోగించుకోవాలి. మన హృదయంలో సత్యం ఉంది, బ్రహ్మం

ఆచార్యులవారు ఏమంటున్నారు అంటే నువ్వు ఆనందానికి వేరుగా ఉండనక్కరలేదు, ఆనందమే అయిపో అంటున్నారు. మీరు ఒక వస్తువును ఎంజాయ్ చెయ్యటానికి అది వేరుగా ఉండనక్కరలేదు. వేరుతనం ఎప్పుడైతే ఉందో ద్వైతం వచ్చేస్తుంది. అది అద్వైతసిద్ధాంతానికి భంగం. నువ్వు ఆనందానికి వేరుగా ఉండటం కాదు, నువ్వే ఆనందం అయిపో. అయితే మరి ఆనందాన్ని ఎలా అనుభవించాలి. ఇక్కడ ఆనందం తననుతానే ఎంజాయ్ చేస్తుంది. మిమ్మల్ని మీరే ఎంజాయ్ చేస్తున్నారు అనుకోండి. ఇంక బయటగొడవలతో మీకు పని ఏముంది. అప్పుడు మీ మనస్సు బయట ఆనందాలకు వెళ్లదు. బ్లిస్సే మీరు అయినప్పుడు బయట సంతోషాల గొడవ ఉండదు. బ్లిస్ ఇట్ సెల్ఫ్. దానికి వేరుగా ఉండకండి, అదే అయిపోండి.

శాస్త్రం ఏమని చెపుతోంది అంటే సద్వస్తువుకు పుట్టుక లేదు, చావు లేదు, అది లేని కాలం అంటూలేదు, అది లేని ప్రాంతం అంటూలేదు. సూర్యుడికి చీకటి ఎలా ఉంటుందో తెలియదు. అలాగే ఎటర్నిటీకి చావు ఎలా ఉంటుందో, పుట్టుక ఎలా ఉంటుందో తెలియదు. దాని స్వరూపమే బ్లిస్. అది అంతటా ఉంది. అది ఎవరు అంటే అది నువ్వే. యు ఆర్ దట్, అది నువ్వే. అదే నీ హృదయంలో నిజంగా కనిపిస్తోంది. అది నీవై ఉన్నావు. జీసస్ చెపుతున్నాడు. ఉన్నాను, ఆ ఉండటమే ఆనందం. ఉండటమే శాంతి, ఉండటమే సుఖం. మీకు దేహం ఉన్నా లేకపోయినా, ఈ ప్రపంచం కనిపించినా కనిపించకపోయినా ఉన్నది అలా కంటిన్యూ అయిపోతూ ఉంటుంది, దానికి హద్దులు లేవు. ఉన్నాను, ఆ ఉన్నది ఏదో నేనై ఉన్నాను, అది మీరు రోజూ మంత్రం కింద అనుకోండి. ఉన్నాను, ఆ ఉన్నది ఎవరోకాదు అది నేనై ఉన్నాను. ఇదే ట్రూత్ అని జీసస్ చెప్పాడు. ఇదే వేదాల సారం. ఉన్నాను, ఏదైతే ఉందో అది ఎవరో కాదు అది నేనై ఉన్నాను. ఆ ఉన్న దానిని మీరు రీలైజ్ చెయ్యాలి. ఆ ఉన్నదానిని మీరునోటితో చెప్పటం కాదు, అది మీకు అనుభవైకవైద్యం అవ్వాలి. ఆ రోజునే ఈ పునర్జన్మలనుండి ఈ ప్రకృతినుండి, ఈ అలవాట్లనుండి, ఈ నాన్‌సెన్స్ నుండి మీరు విడుదల పొందుతారు. ఎప్పుడయితే మీరు ట్రూత్‌ను రీలైజ్ చేసారో అప్పుడే మీరు కానిదానిలోనుండి మీరు విడుదల పొందుతారు. అప్పుడే మీకు స్వేచ్ఛకలుగుతుంది. యూ మస్ట్ నో ద ట్రూత్ అండ్ ద ట్రూత్ ఓన్లీ షల్ మేక్ యూ ఫ్రీ.





బ్రహ్మంలో అణిగిపోతాయి. అంటే నువ్వు లోకాన్ని చూస్తూనే ఉంటావు, అది నిన్ను బంధించదు. అప్పుడు నీకు భయం పోతుంది. ద్వితీయం ఉన్నప్పుడే భయం వస్తుంది. రీలైజేషన్‌లో నీకు ద్వితీయం ఉండదు. తులసీదాసు వెళ్లిపోతుంటే భార్య రత్నమాల అడుగుతుంది. నువ్వు వెళ్లిపోతున్నావు, నన్ను జ్ఞాపకం పెట్టుకొంటావా తులసీ అంది. నిన్ను జ్ఞాపకం పెట్టుకోవటానికి నువ్వు నాకంటే వేరుగా ఉన్నావా అంటాడు తులసీదాసు. నువ్వు నాకంటే వేరుగా ఉంటే జ్ఞాపకం పెట్టుకోవటం అనేది వస్తుంది, నువ్వు నాకంటే వేరుగా లేవుకదా అంటాడు. ఇక్కడ ఏమయింది అంటే సడన్‌గా ఆయన హృదయాన్ని రాముడు ఆక్యుపై చేసాడు. అప్పటివరకు ఆయన హృదయం నిండా రత్నమాల ఉండేది. ఆవిడ ఖాళీ చేసింది. రాముడు ఆక్యుపై చేసాడు. మనకయినా సరే హృదయం ఖాళీ అయ్యేవరకూ జ్ఞానం వచ్చే అవకాశం లేదు.

మీరు ఇంటి దగ్గర ఒకరిని ఒకరు ప్రేమించుకొంటున్నాము అని అనుకొంటున్నారు కదా. అది ప్రేమ కాదు, అది మోహం, దానిని ఎటాచ్‌మెంట్ అంటారు. మనకు ఉన్న ఎటాచ్‌మెంట్‌ను ప్రేమ అనుకొంటున్నాము. ప్రేమ కానిదానిని ప్రేమ అనుకొంటున్నాము. మన ఇంట్లో ఎవరైనా చనిపోతే ఏడుస్తాము, అదే యాక్సిడెంట్‌లో వందమంది చనిపోయినా మనకు ఏమీ అనిపించదు. అసలు మనకు దుఃఖం వస్తోంది అంటే ఎక్కడో ఎటాచ్‌మెంట్ ఉండాలి. మీరు ఇంటికి వెళ్లి ప్రశాంతంగా కూర్చోండి, మీ శరీరం ఇక్కడే ఉంటోంది కాని, మీ మనస్సు ఎక్కడో చోటుకు వెళ్లిపోతుంది. ఎందుచేత అక్కడకి వెళుతోంది అంటే అక్కడ మీకు ఏదో ఎటాచ్‌మెంట్ ఉంది. ఎటాచ్‌మెంట్ లేకపోతే మైండ్‌కు వాండ్రింగ్ ఉండదు. ఎటాచ్‌మెంట్ వలన మైండ్‌కు వాండ్రింగ్ ఉంటోంది కాబట్టి దానిని అభ్యాసం ద్వారా, వైరాగ్యం ద్వారా కంట్రోలు చేయమని గీతలో పరమాత్మ చెప్పాడు. అన్నం మానేసి కూర్చోవటం, తల దువ్వుకోకుండా కూర్చోవటం వైరాగ్యం కాదు. వైరాగ్యం అంటే మీ మనస్సు దేనిమీద వాలకుండా ఉండటం. అలా వాలకుండా ఉన్న మనస్సును అభ్యాసం ద్వారా దానిని అంతర్ముఖం చెయ్యాలి. జ్ఞానం అంటే ఏమిటి అని రామకృష్ణుడిని అడిగితే ప్రతీ మనిషి నేను, నేను అంటాడు. నేను, నేను అని చెప్పే ఆ నేను నేనుకాదని తెలుసుకోవటమే జ్ఞానం అని చెప్పారు.

జాగ్రదవస్థలో మనం పనులు చేసుకొంటున్నాము. నిద్రలో మన శరీరం, మనస్సు రెస్టు తీసుకొంటున్నాయి. ఇలా జాగ్రదవస్థ, గాఢనిద్ర మనకు ఉపయోగపడుతున్నాయి. ఇంక

స్వప్నావస్థ మనకు దేనికి? నెరవేరని వాసనలు, కోరికలు కొన్ని నీ హృదయంలో ఉంటాయి. అవి లోపల ఉన్నట్లు మీకు తెలియవు. నీ హృదయంలో ఉన్న బలహీనతలు నీకు ఎరుకలోనికి రాకుండా వాటిని బయటకు తీసే అవకాశం లేదు. అంటే నీ హృదయంలో ఏదయినా బలహీనత ఉంటే అది నీకు కొంత ఎరుకలోనికి రావాలి. ఫలానా బలహీనత మనలో ఉంది అని మీకు ఎరుకలోనికి రావాలి. అది మీకు ఎరుకలోనికి వచ్చిన తరువాత గురువు కాని, ఈశ్వరుడు కాని బయటకు తీసి దానిని బర్న్ చేస్తాడు. నీ హృదయంలో ఉన్న కోరికలను, వాసనలను స్వప్నావస్థలో నీకు ఎరుకలోనికి తీసుకొని వస్తాడు. అయితే మీ లోపలఉన్న ట్రూత్‌కు జాగ్రదవస్థ అక్కరలేదు, స్వప్నం అక్కరలేదు, నిద్ర అక్కరలేదు. అది ఊరికే విట్‌నెస్‌గా ఉంటుంది. నువ్వు నిద్రపోతున్నావు కానీ నీ నిద్రను చూసే సాక్షి ఒకటి ఉంది. అందుచేతనే నాకు బాగా నిద్ర పట్టింది అని చెపుతున్నావు. మీరు నిద్రపోతున్నారా అని భగవాన్‌ను అడిగితే మెలుకువగా ఉన్న వాళ్ళందరూ నిద్రపోతారు. అయితే మీరు మెలకువగా ఉన్నారా అంటే నిద్రపోయే వాళ్ళందరూ మెలకువగా ఉంటారు. మరి ఆయన మాట ఏమిటి అంటే నిద్రకు, మెలుకువకు ఆవల ఉన్నానని చెప్పకుండా చెప్పటం, మామూలుగా సామాన్యమానవుడు మంచం మీద పడుకున్నట్లు ఆయన ఎప్పుడూ పడుకోలేదు. ఊరికే సోఫాలో అలా కళ్ళు మూసుకొని ఉండేవారు. ఏదయినా పిల్లి తలుపు గెంటి లోపలకు వస్తే కళ్ళు తెరిచి చూసేవారు. ఒకోసారి పాములు వచ్చేవి. పాము వస్తే పోరా, పోరా అనేవారు. అక్కడ హాలులో భక్తులు నిద్రపోయేవారు. వాళ్ళు చూస్తే నీకూ ప్రమాదమే పోరా, పోరా అంటే అవే వెళ్ళిపోయేవి. ఎందుచేత నంటే అక్కడ పాములో అంతర్యామిగా ఉన్నవాడు వీడే కదా.

సైంటిస్టులకు, స్పిరిట్యువలిస్టులకు మనీమేకింగ్ గొడవ ఉండదు. వారికి మనీమేకింగ్ బుద్ధి లేదు కాబట్టే వారు మానవజాతి సుఖం కోసం, సంతోషంకోసం, మైండ్‌ను కంట్రోల్‌గా ఉంచటం కోసం చాలా కృషి చేస్తారు. అంటే వారికి ఇతరుల గురించి ఆలోచించటమే కాని వాళ్ళ గురించి వాళ్ళు ఆలోచించుకొన్నట్లు పెద్ద కనబడదు. ఉన్నదేదో ఉంది. అది అంతటా వ్యాపించి ఉంది. లోపల బయట అంటూ ఏమీ లేదు. కాని మనందరకూ అనుభవంలో ఉన్నది ఏమిటి అంటే నేను లోపల ఉన్నాను, నాకు బయట ప్రపంచం ఉంది అనుకొంటాము. లోపల ఉన్నది, బయట ఉన్నది వేరుకాదు, రెండూ ఒక్కటే. లోపలఉన్న వస్తువును ఎరుకలోనికి





సుఖపడిపోతున్నాము అంటే మీరు కర్మఫలితాన్ని ఎంజాయ్ చేస్తున్నారు, ఇది మానవుడిలో ఉన్న పెద్ద బలహీనత. మీకు కర్మ ఫలితం కలిసివచ్చింది అనుకోండి, దానిని మీరు ఎంజాయ్ చేస్తారు, అది మీకు వాసన కింద పడిపోతుంది. మీకు సంపద బాగా ఉంటే ఉండనివ్వండి. నేను ధనవంతుడిని అని మనస్సులో అనుకొంటే అది మీ పీక పట్టుకొంటుంది, రాబోయే జన్మలను పెంచేస్తుంది. మీరు ఎంజాయర్‌గా ఉండవద్దు, డోయర్‌గాను ఉండవద్దు. అప్పుడు అలా కష్టపడ్డాము కాబట్టి యిప్పుడు సుఖపడుతున్నాము అనే భావన వద్దు. అప్పుడు అలా కష్టపడ్డాము అంటే అది డోయర్‌షిప్, ఇప్పుడు సుఖపడుతున్నాము అంటే అది ఎంజాయర్. ఈ రెండూ పనికిరావు, ఈ రెండూకూడా మీకు రాబోయే జన్మలను పెంచేస్తాయి. ఇప్పుడు కుటుంబం ఇంత అభివృద్ధిలో ఉంది అంటే మా వల్లేకదా అని కొంతమంది అంటారు. ఏది ఈ బొమ్మలవల్లా. ఇలా మనస్సులో రిపీట్ చేసుకోవటం చాలా ప్రమాదం. నేను డోయర్‌ను, ఎంజాయర్‌ను అనుకొంటే మీ మనస్సుకు మసి అంటుకొంటుంది, దీని వలన మనస్సు పొల్యూట్ అయిపోతుంది. మీ మనస్సుకు మసి అంటుకోనివ్వకండి. మీకు, నాకు, ఈసృష్టికి ఏ నారాయణుడు అయితే ఆధారంగా ఉన్నాడో వాడు ఏమంటున్నాడు అంటే బికమ్ వన్ అని చెపుతున్నాడు. మీరు వాడిలో ఐక్యమైపోవాలి. భగవంతుడిని తెలుసుకోవటం అంటే మీరు భగవంతుడు అయిపోరు, ఆయన స్వరూపాన్ని పొందుతారు. ఆయనలో ఉన్న సుఖం, శాంతి, ఆనందం అన్నీ నువ్వు పొందుతావు. కంట్రోలు మటుకు ఆయన చేతిలోనే ఉంటుంది. ఆ జీవుడికి ఎప్పుడు మోక్షం యివ్వాలి, రియలైజేషన్ ఎప్పుడు ప్రసాదించాలి అని ఆయన నిర్ణయించుకొంటాడు. జ్ఞానికి పని ఉండదు, ఈశ్వరుడికి పని ఉంటుంది. ఆ పని గొడవ మీకు ఎందుకు, ఆయన స్వరూపాన్ని పొందుతున్నారు కదా అది సరిపోతుంది.

మీరు వెళ్ళిపోతున్నారు, మేము ఉండిపోతున్నాము అని భగవాన్‌తో అంటే నేను ఎక్కడికి వెళ్ళిపోతాను, ఇక్కడ నుండి వెళ్ళిపోవటానికి ఏదైనా ప్లేస్ ఉండాలి కదా! నేను వెళ్ళిపోతాను, వెళ్ళిపోతాను అంటున్నారు, నేను లేని చోటు అంటూ ఏదయినా ఉంటే అక్కడికి వెళతాను. నేను లేనిచోటు అంటూ ఏమీ లేదు. నేను లేనికాలం అంటూ ఏమీ లేదు. మనం అన్నికాలాలలో ఉన్నాము, అంతటా ఉన్నాము. అదే ట్రూత్, దానితో ఏకమైపోవాలి. ఏదయినా వస్తువును ఎంజాయ్‌చెయ్యాలి అంటే మనం దానికి విడిగా ఉండాలికదా అని ద్వైతులు అంటారు. ఇక్కడ

దీనిని కాలిస్తే బూడిద అవుతుంది, కప్పెడితే మట్టి అవుతుంది. నా స్థూలశరీరం కాలిబూడిద అవ్వకముందే నువ్వు వచ్చి నా సూక్ష్మశరీరానికి అంటే ఈ వాసనలు అన్నీ ఏ శరీరంలో అయితే ఉన్నాయో దానికి నీ జ్ఞానాగ్నిని తగిలించు. నువ్వు ఆలస్యం చేయవద్దు. ఈ భౌతిక శరీరం కాలి బూడిద అవ్వకముందే నీ జ్ఞానాగ్నితో నా సూక్ష్మశరీరాన్ని బర్న్ చెయ్యి. అంటే ఈ భౌతిక శరీరం కంటే ముందు సూక్ష్మశరీరం బర్న్ అవ్వకపోతే పునర్జన్మ వచ్చేస్తుంది, దానిని ఎవరూ ఆపుచేయలేరు. అందుచేత ముందుగానే వచ్చి ఈ సూక్ష్మశరీరాన్ని కాల్చి బూడిద చెయ్యి అంటున్నారు.

మీరందరూ ఎలా చనిపోవాలి అంటే దోసకాయ తీగకు ఉంది. మీరు ఆ దోసకాయను కోయవద్దు. కాయను మనం కోస్తే తీగకు కొంత బాధ ఉంటుంది. దోసకాయను మనం కోయకపోతే తీగ దానంతట అదే దోసకాయను వదిలేస్తుంది. తీగనుండి దోసకాయ ఎలాగ అయితే విడిపోతుందో అలాగ మీరందరూ చనిపోయేటప్పుడు మీలో ఉన్న ప్రాణం అంత ప్రశాంతంగా, అంత సుఖంగా శరీరాన్ని విడిచిపెట్టి బయటకు వెళ్ళిపోవాలి. అది సాధ్యమా? వెనకాల కర్మ అనుభవించవలసి ఉంటుంది. అసలే అత్తగారు ప్రాణంపోయే సమయంలో బాధపడుతూ ఉంటే ఈ కోడళ్ళు ఏమంటారు అంటే ఈవిడ తక్కువ ఏమీకాదు, ఇప్పుడు మంచాన పడిన మూలంగా ఇలా ఉంది, నేను కాపురానికి వచ్చినప్పుడు ఎన్ని తిట్టింది అంటారు. చనిపోయేటప్పుడు వాళ్ళు బాధపడుతూ ఉంటే ఈ కోడళ్ళ గొడవ ఏమిటి? వాళ్ళు చనిపోయే టప్పుడు మనం మాటలు అనకూడదు. దానివలన మనకు కలిసి వచ్చేది ఏమీ లేదు. వాళ్ళను ప్రశాంతంగా చనిపోనివ్వాలి. మీ ఇంట్లో ఎవరైనా చనిపోతున్నారు అనుకోండి, వారిని మాటలు అనకండి. భగవంతుడు ఎలాగైనా కొంచెం సఫరింగ్ పెడతాడు, దానిని మనం ఆపుచేయలేము. వారు ఎలాగు వెళ్ళిపోతున్నారు కదా! ఇంక మీరు తిట్టవద్దు. ప్రాణం పోయేటప్పుడు మీరు మాటలు అని వారిని ఉద్రేకపరచవద్దు. దానివలన మీకు పాపం వస్తుంది. ఒకవేళ వాళ్ళు మిమ్మల్ని బాధ పెట్టినా అవి అన్నీ మర్చిపోండి. అవన్నీ మనస్సులో తలచుకొంటూ ఉంటే ఆ రిపిటేషన్ వల్ల మీకు సఫరింగ్ వస్తుంది, మర్చిపోతే ఏమీలేదు.

అప్పుడు మేము చాలా కష్టపడ్డాము, ఇప్పుడు సుఖపడుతున్నాము అని కొంతమంది అంటారు. ఇటువంటి మాటలు వద్దు. మీరు ఎంజాయర్‌గా ఉండవద్దు. మేము





తెచ్చుకొంటే బయట ఉన్నదీ ఇదీ ఒక్కటే, దానికి దీనికి బేధం లేదు అన్న సంగతి నీకు అనుభవంలోనికి వస్తుంది. అయితే ఈ లోపల, బయట అనే బుద్ధి ఎందుకు వస్తోంది అంటే నీకు దేహము నేను అనే బుద్ధి ఉండటం వలన లోపల, బయట వస్తోంది. నీకు దేహబుద్ధి ఎప్పుడయితే పోయిందో ఈ లోపల, బయట అనే బుద్ధికూడా పోతుంది. ఇప్పుడు మనందరం చేసే పొరపాటు ఏమిటి అంటే గుర్తింపులు కోరుకొంటున్నాము, పబ్లిసిటీ కోరుకొంటున్నాము. దీనివలన మన స్వరూపానికి మనం దూరమయిపోతున్నాము అని మనకు తెలియటం లేదు. మనకు జ్ఞానం రాకుండా ఎవరో ఇతరులు మనకు అడ్డురావటంలేదు. మనకు ఉన్న రూపబుద్ధే, నామబుద్ధే మనకు అడ్డువస్తున్నాయి. ఫలానా రూపం నాది, ఫలానా పేరు నాది అనే బుద్ధి మనలో చాల బలీయంగా ఉంది. వాటిని నువ్వు ఓవర్‌కమ్ చెయ్యాలి. మనం గుర్తింపులు కోరుకొంటున్నాము. అది మనస్సు యొక్క లక్షణం. కుండకు చిల్లు ఉంటే ఆ కుండలో ఎంత నీరు పోసినా అంతా బయటకు పోతుంది, అలాగే గుర్తింపులు కోరుకోవటం వలన మీరు ఎంతసాధన చేసినా ఫలితం కనబడదు, గుర్తింపులు కోరుకోవటం వలన మీరు చాలా నష్టపోతారు. అందుచేత గుర్తింపులు కోరుకోకూడదు. మనం చేసే పని ఇతరులకు కనబడాలి, ఇతరులకు వినబడాలి అనే బుద్ధి మనకు అక్కరలేదు. మనకు ఈశ్వరుని దయవల్ల మోక్షం వస్తుంది, కానీ ఈ మనుషులవల్ల రాదు. సమాజం నీకు లిబరేషన్ ఇవ్వలేదు.

ఏసు ఏమన్నాడు అంటే మీరు నన్ను నిజంగా ప్రేమిస్తున్నారా? మీరందరూ నన్ను ప్రేమిస్తున్న మాట కనుక నిజమైతే ఈ సమాజంలో భాగంగా ఉండి అనేక కారణాలవలన వెనుకబడిన వారిని మీరు ప్రేమించండి, వారి అభివృద్ధికి కృషిచేయండి అని చెప్పాడు. అది ఏమీ లేకుండా జీసస్ నువ్వు దేవుని కుమారుడవు, నిన్ను ప్రేమిస్తున్నాము అంటే ఆ మాటలు అన్నీ అబద్ధం అని చెప్పాడు. మీరు నన్ను ప్రేమిస్తున్నమాట నిజమైతే లవ్ ద పూర్. కనిపించే మనుషుల మీదే నీకు ఆప్యాయత లేనప్పుడు కనిపించని దేవుడిమీద నాకు భక్తి ఉంది అంటే ఎవడు నమ్ముతాడు. తుకారామ్ ఏమన్నాడు అంటే నేను, నేను అనే ఈ నేను నిజం కాదని నాకు తెలియదు, దాని గురించి నేను ఎప్పుడూ ఆలోచించలేదు. ఇది రాంగ్‌ఐ అని నాకు తెలియదు. కానీ నాకు ఉన్న భక్తిప్రవాహంలో ఈ రాంగ్‌ఐ ఎప్పుడో కొట్టుకొనిపోయింది, దేహము నేను అనే బుద్ధి నాకు పోయింది. రాంగ్‌ఐ పోయిన తరువాత అది పోయిందని తెలిసింది. కాని అది ఎలా పోయిందో నాకు తెలియదు. ఇప్పుడు నేను సుఖంగా ఉన్నాను,

శాంతిగా ఉన్నాను, స్వేచ్ఛగా ఉన్నాను, ఒక వ్యక్తి మీదకాని, ఒక ప్లేస్‌మీదకాని ఏమీ ఎటాచ్‌మెంట్ లేదు, ఇప్పుడు నాకు ఏమీ హద్దుల్లేవు అన్నాడు. కొంతమంది పాలకొల్లువాళ్ళు భీమవరం వెళ్ళినా, భీమవరంవాళ్ళు జిన్నూరు వెళ్ళినా ప్లేస్‌మార్పు వలన ఆ రాత్రికి నిద్ర పట్టదు. అంటే పర్టిక్యులర్ ప్లేస్‌మీద ఎటాచ్‌మెంట్ వద్దు, ఇండివిడ్యువల్ మీద కూడా నీకు ఎటాచ్‌మెంట్ వద్దు. ఈ ఎటాచ్‌మెంట్స్ వలన నీ మైండ్ అరెస్ట్ అవుతుంది.

మనందరికి కుటుంబాలు అంటే ఇష్టం. అసలే మీ రూపం మిమ్మల్ని పట్టేసుకుంటోంది, మీ నామం మిమ్మల్ని పట్టేసుకొంటోంది. గుడికి వెళితే వాటిని ఇంకా పెంచేస్తున్నారు. గుడిలోనికి వెళితే పంతులుగారు ఏమి అడుగుతున్నారు. మొదట మీ పేరు ఏమిటి అంటారు, ఆ తరువాత మీ గోత్రం అడుగుతారు. అసలు ఏదయితే మనం పోగొట్టుకోవాలో గుడిలోనికి వెళ్ళగానే వాడు అదే అడుగుతాడు. అంటే నువ్వు గట్టిపడిపోతున్నావు కదా. దీనివలన నీ రూపబుద్ధి, నామబుద్ధి పెరిగిపోతున్నాయి. మా కుటుంబం చాలా పెద్దది అని కొంతమంది అంటారు. మీ కుటుంబం దేనిలో పెద్దది. కుటుంబంలో సభ్యులు ఎక్కువ ఉన్నారనా లేకపోతే నువ్వు ఏమైనా సర్వీసు చేసావా లేకపోతే నీ కుటుంబసభ్యులు ఏమైనా త్యాగాలు చేసారా మా కుటుంబం గొప్పది, మా తాతగారు గొప్పవారు అని ఇటువంటి బుద్ధులు మీకు ఉంటే అది కూడా బంధం, అది మీ అహంకారాన్ని పెంచుతుంది, మీ అజ్ఞానాన్ని పెంచుతుంది. మీ శరీరాన్ని బట్టే కదా తండ్రిగారు అని, తాతగారు అని, పూర్వీకులు అని, వీటివలన మీకు దేహ బుద్ధి పెరుగుతుంది. అది తగ్గించుకోండి. కొంతమంది వీర వైష్ణవులు ఉన్నారు. వారు దేవుని దగ్గరకు వెళ్ళి మా కోరికలు నెరవేర్చు అని దేవుడిని అడగరు. నువ్వు సుఖంగా ఉండు, నువ్వు ఆరోగ్యంగా ఉండు. మా పిచ్చిగొడవలు పట్టించుకోవద్దు, నువ్వు సుఖంగా ఉండు మేము వెళ్ళివస్తాము అని చెపుతారు. అంటే పెరుమాళ్ళును ఏమీ ఇబ్బంది పెట్టకూడదు అంటారు. వేసవికాలంలో పెరుమాళ్ళుకు ఉడుకుగా ఉందేమోనని విసనకర్రతో విసిరే భక్తులు కూడా ఉన్నారు. మేము క్షేమంగా ఉండటం కాదు, నువ్వు క్షేమంగా ఉండు, నువ్వు సుఖంగా ఉండు అంటారు. అంటే భక్తిని చాలాదూరం తీసుకొనిపోయారు. అక్షరమణమాలలో అరుణాచలేశ్వరునితో భగవాన్ ఏమని చెపుతారు అంటే ఓ అరుణాచలేశ్వరుడా! నేను నీ మీద మోహంలో పడ్డాను. నీమీద నాకు ఉన్న మోహం కొలదీ ప్రాపంచిక వ్యామోహాలు అన్నీ





పోయాయి. నాకు లోకవాసన పోయింది, శాస్త్రవాసన పోయింది, దేహవాసన పోయింది. నీ మీద ఉన్న మోహం వలన ఈ జబ్బులన్నీ పోయాయి, కానీ ఇప్పుడు నీమీద నాకు ఉన్న మోహం కూడా పోవాలి కదా. నీమీద ఉన్న మోహాన్ని నువ్వే పోగొట్టాలి, అది ఇతరులు ఎవరికీ సాధ్యంకాదు. అందుచేత ఓ అరుణాచలేశ్వరుడా! నువ్వు నా పట్ల దయచూపించి నీ మీద నాకు ఉన్న మోహాన్ని పోగొట్టి నాకు పూర్ణస్థితిని ప్రసాదించు, ఆ పని నువ్వే చేయాలి అన్నారు భగవాన్.

**పేరు దలపగనే పట్టి లాగితివి నీ**
**మహిమ కనుదురెవ రరుణాచలా**

అరుణాచలేశ్వరుడితో భగవాన్ ఏమంటున్నారు అంటే నేను ఏమైనా తపస్సులు చేసానా, యోగాభ్యాసాలు చేసానా ఏమీ చేయలేదు. నేను చేసిందల్లా ఒక్కటే అరుణాచలం అన్నాను. అంతే అయిపోయింది. జన్మజన్మలనుండి వస్తున్న అవిద్యకు, అజ్ఞానానికి, వాసనలకు నిప్పు పెట్టావు. నాకు స్వరూపజ్ఞానం రావటానికి ఏవైతే విరోధంగా ఉన్నాయో ఆ చెడ్డనంతా బయటకు లాగి నిప్పు పెట్టి నీ స్వరూపాన్ని నాకు ప్రసాదించావు. నేను చేసిన కష్టం ఏమైనా ఉందా అంటే ఏమీలేదు. నేను చేసిందల్లా అరుణాచలం అని పేరు అన్నాను, వెంటనే నన్ను పట్టుకొని లాగేసి నాలో ఉన్న అజ్ఞానాన్ని నువ్వు తీసుకొని, నీ జ్ఞానం నాకు ఇచ్చావు. అరుణాచలం అనేటప్పటికే ఈ పని అంతా పూర్తి అయిపోయింది అన్నారు.

ఏమండీ మీరు ఏదో చెపుతున్నారు, మేము వింటున్నాము కాని ఈ వాసనలు పోవటం చాలా కష్టం. కనీసం సిగరెట్ కాల్చే అలవాటు ఉన్నా అది పోవటం చాలా కష్టం. ఎక్కువ బరువైన వాసనల మాట అటుంచండి, కనీసం మామూలు వాసనలను ఓవర్‌కమ్ చేయటం కూడా కష్టం కదా అని బుద్ధుడిని ఒకరు అడిగారు. నన్ను జ్ఞాపకం పెట్టుకో. రిమంబర్ మి, ఆల్వేస్ రిమంబర్ మి. నువ్వు ఏమీ సాధన చేయనక్కరలేదు అన్నాడు. ఆయనలో ఒక్క బలహీనత కూడా లేదు. నేను, నాది అనే తలంపులు అక్కడ లేవు. వాళ్ళకు సమాధులు అక్కరలేదు. బుద్ధుడు ఈ ప్రపంచంలోనికి వచ్చి వెళ్ళిపోయాడు అనే గుర్తింపు కూడా అక్కరలేదు. బుద్ధుడు త్యాగధనుడు అంటే త్యాగమే ధనంగా కలవాడు. ఇక్కడ భగవాన్ ఏమంటున్నారు అంటే అరుణాచలేశ్వరుడా నా భౌతికశరీరం ఏదో రోజున రాలిపోతుంది.

> With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.
>
> **- Mahabharatha**

## మహానిర్వాణం

భగవాన్ శ్రీ రమణమహర్షి తిరుచ్చుళిలో శరీరం ధరించినప్పడు అక్కడ ఉన్న ఒక అంధురాలికి జ్యోతిప్రకాశంగా కనబడడంతో ప్రారంభమైన మహాప్రస్థానం, ది. 14-4-1950 రాత్రి 8.47 నిముషములకు ఆయన భౌతిక శరీరాన్ని విడిచిపెట్టినప్పడు, భగవాన్ నిర్యాణపు గది గోడను ఆనుకొని ఆ జ్యోతి అరుణగిరి శిఖరం వైపు ప్రయాణిస్తూ, అరుణగిరిలో ఐక్యం అవడంతో పూర్తి అయింది. తాను శాంతిగా నిష్క్రమించారు. ఆయన దేహధారిగా ఇక లేరు. భగవాన్ అరుణాచలంలో ఏబదినాలుగు సంవత్సరములు నివశించిన కాలంలో ఆ క్షేత్రాన్ని విడిచిపెట్టలేదు సరికదా, కనీసం ఎక్కడికైనా వెళ్లాలనే తలంపు కూడా రాలేదు, అనేవారు. భగవాన్ శరీరం వ్యాధిగ్రస్తమైన సందర్భంలో శరీరమే ఒక వ్యాధి, ఆ వ్యాధికి వ్యాధి వచ్చింది దానికి నివారణ మార్గం చూడాలి కాని ఉపశమనం వెదుకనేల? అనేవారు. జనన మరణ సంసార చక్రం నుండి విడుదలపొంది, ఆత్మ సామ్రాజ్యానికి అధిపతి అయిన భగవాన్‌కి చనిపోవడం అనే మాటకు అర్థం ఏముంది? భగవాన్ శరీరం చాలించడంతో ఆయన దేహగతమైన యాత్ర ముగిసిందే తప్ప, నిజమైన ఆయన ఉనికికి ఆద్యంతములు లేవు. భగవాన్ ఉనికి జనన మరణాలకు, దేశ కాలములకు, అతీతము. గురువంటే శరీరము కాదు కాబట్టి, భగవాన్ శరీరంతో ఉన్నప్పడు కూడా శరీరం ఆయన కాదు. పుట్టేది తిరిగి నశించేది శరీరమే! ఏదైతే పుట్టిందో అది మరణించే తీరాలి అది దైవచట్టం, దైవశాసనం. భగవాన్ ఎక్కడినుండో వచ్చారు, ఉన్నారు, వెళ్లారు అనుకుంటే పొరపాటే. ఆయన అనంతుడు కాబట్టి రాకపోకలు లేవు. భగవాన్ శ్రీ రమణుల అవతరణ, 17వ ఏట ఆయనకు కలిగిన అమృతానుభవం, ఆయన జీవితవిధానం, ఆయన సందేశం, ఆయన సమత్వం, మనకు అర్థమైతే దేహాత్మబుద్ధినుండి తప్పక విడుదల పొంది తీరుతాం. నాటికి, నేటికి తనను నమ్ముకున్న వారికి తల్లి, తండ్రి, గురువు, దైవము, సకలము తానై అంతిమ సత్యంలోనికి మేల్కొలపడానికి మనకు మార్గం చూపిస్తూ, నిరంతరం అనుగ్రహిస్తూనే ఉన్నారు.

ఓం తత్‌సత్

**- చావలి సూర్యనారాయణమూర్తి, అమలాపురం, సెల్ : 9963195064**

## మానసిక జీవితం తెలియనివానికి - ఆధ్యాత్మిక జీవితం రాదు

మనం సాధనామార్గంలో పయనించినప్పడే ప్రకృతి మనుషుల భావాలు మనలను కలవరపెడతాయి, అప్పడే మనం అప్రమత్తము అవ్వాలి. ధ్యానంలో ఉన్నప్పడు ఆ ఆలోచనలు ఉదయించినప్పడు ఓ మనసా ఈ వ్యాపకంలో ఉన్నప్పడు అదే నీ లక్ష్యమా అని వాటిపట్ల వైరాగ్యం, ఉదాసీనత వృద్ధిచేసుకొని గురుప్రేమలో మునగాలి. అసలు మనం నామరూపాల్లోనే జీవిస్తూ నేను-నాది, నువ్వు-నీది అని కల్పితభావాలను పెంచుకొంటున్నాము. బిడ్డలు, ఆస్తులు, మమకారాలు, ఇష్టం, అయిష్టం దీనివల్ల మనకు తెలిసింది ఏమిటి? మనం ఆత్మ అయినప్పటికి దాని ప్రత్యక్ష అనుభవానికి చాలాదూరంలో ఉన్నాము., ఒక మహాపండితుడు "అంతా బ్రహ్మమే" అని పాడుతూ వెళుతూ ఉంటే ఒకడు ముల్లుతో మెడ మీద గుచ్చగా ఉగ్రుడై "ఓరి మూర్ఖుడా నేను ఫలానా వారి మనుమడిని నన్ను ముల్లుతో గుచ్చుతావా" అన్నాడు. మహాజ్ఞానియైన సదాశివబ్రహ్మేంద్రులు అదే పాటపాడుతూ వెళుతూఉంటే ఒక సుల్తాన్ వెనుకనుంచి కత్తితో ఆయన చేయి నరికినా గుర్తు రాలేదు. బ్రహ్మానుభవంలో వాస్తవంగా జీవించే వరకూ నేను బ్రహ్మమని ప్రకటిస్తూ తిరిగే అర్హత మనకు లేదు. విషయవృత్తులు వీడనంతకాలం వెలితి, విషాదం మనలను వదలదు. బాహ్య విషయాలమీద ప్రీతి లేకుండా మనస్సును సమాయత్తం చెయ్యాలి. కారణం కాలానికి లొంగేవి, అన్నీ మరణించేవే చైతన్యానికి మరణంలేదు. 'నేను'ను వదిలివేయటానికి సిద్ధంగా ఉంటే ప్రేమద్వారాలు తెరుచుకొంటాయి. కామం ప్రేమయొక్క భ్రమ, నీడ అది ప్రకృతి సమ్మోహన శక్తి దైవిక ప్రేమ దానికి భిన్నమైనది. తోడేలు వంటి మనుషుల మంచితనాన్ని, నక్కజిత్తుల వంటివాడిని, భోగందాని వంటి మనోవృత్తిగల వాన్ని నమ్మితే పిచ్చివారమౌతాము. లౌకికి ప్రపంచంలో సాధకుడు వీటిని తెలుసుకొనితీరాలి. యుక్తి యుక్తములైన వాక్యాలు బాలుడు చెప్పినా గ్రహించాలి. అవి లేని మాటలు, బ్రహ్మదేవుడు చెప్పినా తిరస్కరించాలి. శ్రీనాన్నగారు "నేను బ్రహ్మమే అనే మాటను మనస్సులో రుబ్బుకోండి నిరంతరం" అన్నారు. భగవాన్ "నా మనస్సులో లక్ష గొడవలు ఉన్నాయి అంటారు అసలు మనస్సే నీవుకాదుకదా! ఆ భారాన్ని భగవంతుడి మీద పెట్టండి" అన్నారు. వయస్సు పెరిగినంత మాత్రాన వాస్తవంలో ఏ బేధం లేదు. పరిణితికి వయస్సుకు ఏసంబంధంలేదు. మనలో ఎందరో చిన్న పిల్లల మనోవృత్తులతోనే నేను-నాది అనే భావాలతో ఎదుగు పొదుగూ లేక మరణిస్తున్నారు. మనం మానసికపరిధి నుంచి కేంద్రంవైపుకు ఒక్క ఉరకవేస్తే ప్రకృతి గుర్తులు అన్నీ మాయమైపోతాయి. మనస్సు ఉపయోగకరమైన ఒక కల్పన దాన్ని నిత్య వ్యవహారల్లో వాడుకోవచ్చు కాని దాని చేతుల్లో మోసపోకూడదు. నిజానికి మనం ఏమీ చెయ్యటం లేదు అలా ఈశ్వరుడు మన ద్వారా చేయిస్తున్నాడు వాసనను బట్టి. మనకు ప్రేమ, కోపం, కోరిక కలుగుతాయి. ఇవి అన్ని నిద్రావస్థవంటివి. మన మానసిక యాత్రప్రవాహం ద్వారా జరుగుతుంది. ఇలా ప్రకృతి చేతిలో మనం కీలుబొమ్మ మాత్రమే ఇందులో ఏ ప్రయోజనం లేదు. మన ఆధ్యాత్మిక ప్రగతి ఇందులో లేదు. ఇందుండి ఎదగటమే నిజమైన జీవితం ప్రారంభమౌతుంది. వాస్తవ జీవితం లేకపోవటం వల్ల పశ్చాత్తాపం ఉంటుంది. దేవుడిగా మారే కళను నేర్చుకోవటమే విద్యకు లక్ష్యం. దైవంలో ప్రతిష్ఠితమవ్వటమే మనకున్న ఒకేఒక రక్షణమార్గం. జీవితాన్ని వెదకకపోతే మనలను మరణం వెదుకుతూ వెంటాడుతుంది. విజయం పొందుతుంది. డబ్బు, అధికారం, పేరు ప్రతిష్టలు అన్నీ మరణం ముందు జీవనంలేని నీడలు. అందుకే గురుచరణాలు వదలరాదు.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్ధవరం, సెల్ : 9491968966**

Vol : 21 Issue : 08
05-04-2016